శ్రీ కృష్ణ గొంగపాట :

శ్రీ కృష్ణ  శ్రీ పతి శ్రీ పురుషోత్తమ  శ్రీ నారసింహ

శ్రీ కూర్మనాథా  శ్రీ ధర శ్రీ విష్ణు శ్రీ వాసుదేవుణ్ణి

బాల ముద్దుల భక్తి పాటగాను

!! నారాయణ అచ్చుతా అనంత గోవింద హరి!!

చ) కేశ నిర్మల వాస వనవాస దేవుణ్ణి కిరీటమకర

కుండలదారుణి

కేశవుని ఆత్మలో కీర్తించవే మనసా

కలుషమ్ములన్నీ నిర్వాసమ్ములు !!నా!!

చ) మొలనూళ్లు మ్రోయగా ముద్ధరాలుతన మెలిక కొంగ

రయంగ సెలత వీచి

రాయలారొప్పుచూ బేడుగుదాటి

తన మందకు ఏగెసే మగువ గోపీ !!నా!!

చ) గంటలు మువ్వలూ మెలనిండగట్టుకుని ధరణీశ తన

తల్లి వెంటరాగ

గంటలా చప్పుడు కాక మళ్ళీ చూచి

అన్నన్నరాకుమీ గొంగగలడూ !!నా!!

చ) మద్దికాయలుజార మరిరావిరేకయు బొద్దుల

మొలనూళ్లు వడ్డాణము

గోపిదేవి తన గోపాలరాకలకు

గోవింద రాకు మీగొంగగలడూ !!నా!!

చ) ఏలవచ్చెవు కృష్ణ పాలుదాపొయ్యను పని చెరపరాకుమీ పరమపురుషా

సన్నిచ్చిదాదిచే నిన్నిచ్చివచ్చేనూ వెన్నుడారాకు మీ

వెనువెనుకనూ !!నా!!

చ) ఏలవచ్చేవు కృష్ణ మందకడదూరము మందలో ఒక గొంగవున్నాడు

నిన్న కొందరు పాపలను పట్టుకుని పోయినాడు నమ్మవే నాయనా రామకృష్ణా

!!నా!

చ) అడిగే శ్రీ కృష్ణమ్మ అడిగే తమ తల్లిని గొంగనగఎవ్వరే గోపిదేవి

నాల్గు యుగముల దుష్టనరపతుల చంపితిని గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) మత్స్యావతారమున ముచ్చుసోమకుని ద్రుంచి తెచ్చి

వేదములు బ్రహ్మకిచ్చి

బ్రహ్మచారై పుట్టి ధరణిపేరగితిగాని  గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) సురులు అసురులు గూడి అమృతము తరువగా

స్థిరములేకా భూమి తిరుగుచున్నా

కూర్మ రూపము దాల్చి కుదురు నిల్పితి గాని గోపిదేవి నేను గొంగనెరుగ !!నా!!

చ) వరహావతారమున వసుధనెత్తితిగాని ఏడుయుగముల ఎత్తుధార

ఆయాయ వరసతుల అభయమోసగితి గాని గోపుదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) కలడన్నవారిచే కరకంభమున వేడలి నరనారసింహులై  నఖములందు

వరసి హిరణ్యకశ్యపుని వధియించితినిగాని గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) వామనుడనై బుట్టి బలిని మూడడుగులు వలరాజుచే వేడి కొలచుకొంటి

కొలువు చాలాకున్న బలినెక్కిబెరిగితిని  గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) కార్తవీర్యుని బట్టి గర్వమ్ము నణచియో పరశురాముని దర్పమణచివేగ

ఇరపై ఒక్కో మారు పురుగంటి క్షత్రియుల పోరిగింటిలో గొంగ పొడగానను !!ను!!

చ) చుప్పనాతి ముక్కు చొప్పనగ తెగనరికి ఖరదూషణా దులను ఖండించియో

అసురులను మర్దించి సృష్టి పాలించితిని గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) అబలప్రాయమునాడు ఆవులను కాచితిని దేవేంద్రుడు వాన కురిపించగా

కొండబెరికి తెచ్చి గొడుగుగా నిలిపితిని గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) కాళంగి మడుగుజొచ్చి కడసి నాగులబట్టి విషము గ్రక్కించి విశ్రాంతి

పడగల పాదముల తొక్కితినిగాక మరి గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) బలభద్రరాముడై ఇలమీద దైత్యులను నాగేటకొనితెచ్చి నవ్వములందు

పార్థునకు సారధై భారతము నడిపితిని గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ)బుద్ధకలికీనై పురసతుల నిరువురిని చెడని పదవుల వార్ని చేరచివేగా

త్రిపురముని సాధించి శివునికొసగితినిగాని గోపిదేవి నేను గొంగనెరుగా !!నా!!

చ) అడిగే శ్రీకృష్ణమ్మ అడిగే తమ తల్లిని గొంగనగ ఎవ్వరే గోపిదేవి

అని నోరు తెరచితే అఖిల బ్రహ్మాండంబులు సర్వేశ్వర్ల కుక్షి తల్లిగనెను !!నా!!

చ) పారేటి నదులను పర్వతమ్ములు గుహలు పాతాళము బ్రహ్మాండంబులు

సాగరాలేడును చంద్రసూర్యులచూచి వుగిద వెరచీ కనులు మూసుకొనెను !!నా!!

చ) పరమాత్మ నీకొలను బ్రహ్మాదులెరుగరు వెన్నుడా నిన్నునే కన్నబలిమి

వెరపింపగా గంటి వెరతు నోర్మూసుకో మురవైరి నీకునే మొక్కేదను !!నా!!

చ)తమ తల్లి మొక్కగా దామోదరుడు తాను మందకూ

గొంపోవ మగువగోపీ

వలదు శ్రీకృష్ణమ్మ వలదు పురుషోత్తమా వలదు రమ్మని కొడుకును వనిత పిలచే

!!నా!!

చ) వచ్చి వుయ్యలలోన అచ్యుతులనునచియో అరికాలు తిలకమ్ము అమరబెట్టి

సన్నిచ్చి ముద్దాడి ఊవిద శ్రీకృష్ణమ్మను ఉయ్యాలలో వునచే !!నా!!

చ)జోజో కేశవ జోజో మాధవా జోజో శంఖచక్రగదాధరా

జోజో అచ్యుతా జోజో అనంత జోజో ముద్దులా శ్రీధరన్నా!!నా!!

చ)తొడతరచి పాడంగ త్రోజాది గంధి తన పమిడి గొలుసులచేరు పట్టి ఊప

జోజో అనుగోపి అనురాగమును పాడ పొరుగింటిలో వనిత పోరు చాలించే !!నా!!

చ) అని చెప్పుచుండగా అతివ ఒక్కతితావచ్చి వచ్చి గోపిక చెప్పె అచ్యుతులా

తలపెంట్రుకల చిక్కు పడితీసి ప్రార్థించి గోవిందుడు ముచ్చు సుమీ గోపి వినవే

!!నా!!

చ)ఉయ్యాలలో ఉండి ఉగ్గడగ నేరడు ఎట్టి మీ ఇండ్లకు నే గెనమ్మ

పగల మీ ఇండ్లకు వచ్చేద నా కొడుకు  ముచ్చులన్న !! నా!!

చ) పచ్చన్ని వేపాకుపై రక్షపెట్టియో అచ్యుతుల నుదుట వీ బూతి పెట్టి

కడుమంచి జాజులను అచ్యుతులకు కాపుపెట్టి గొల్ల పల్లెకేగెనే గోపిదేవి !! నా!!

చ) తమతల్లి పోకనెరిగి దామోదరుడు తాను పలికి బొంకింపంగ

తలచెనపుడూ

వారికంటే ముందు  వారికంటే ముందు నీలాటి కడవలను నింపెపాలు !!నా!!

చ) ఏకడవ చూచినా పాలునూ పెరుగునూ ఏకడవ చూచినా నవనీతము

నీలములు నిఖిలములు నిండినట్లుండి మరి అచ్యుతుడు ముచ్చాయె జొచ్చెనన్న

!!నా!!

చ)పోగానే ఒక వనిత వచ్చి ముంచి తెచ్చిపోసె మూవిద కాళ్ళ

నీళ్లు కావే ఉత్త జున్నుపాలై ఉండె సిగ్గుపడి ఒక వనిత శ్రీహరిని తలచే !!నా!!

చ)పురియిచ్చి ఆడితిరి పుండరికాక్షున్ని  ఆడనేరకమీరు అబలలారా

వెన్నతిన్న ఉత్త యసళ్ళు ఏవి మరి పాలు తాగిన ఉత్త భాండమేది !!నా!!

చ) గడగడా వణుకుచూ వనితలందరు కూడి కరములు ముడుచుకుని

కట్నమిచ్చప్పుడు

కాంతలందరు కూడి యశోద నగరికేగిరంతా !!. నా!!

చ) వచ్చి ఉయ్యాలలోన అచ్యుతలందుకుని అరికాలు తిలకంబు అమరబెట్టి

సన్నిచ్చి ముద్దాడి సతుల చేతికి ఇచ్చి ముచ్చన్న జనులార ముద్దాడరే !!నా!!

చ) ముచ్చుకాదు లోకములకు హెచ్చైన దేవుడు బాలముద్దుల భక్తి పాటగాను

కృష్ణ నారాయణా అనుచు హరిహరి జీవా !! నా!!

చ) దారిద్ర్యమున చిక్కి సరిలేని సంసార కూపంబులో చిక్కి కూలనేలా

పాపమ్ము విదిలించి భవ్యమౌ సుజ్ఞాన దీపంబు పెట్టేద తెలివిమీర

కృష్ణ నారాయణా అనుచు హరి హరి జీవా !!నా!!

చ) ప్రాతఃకాలామందు పఠియించినా విన్న పాడినాను

జన్మమెత్తరు ఇహ జన్మాదులు లేవు జనులకు సంసార ప్రీతిలేదు

కృష్ణ నారాయణా అనుచు హరి హరి జీవా !!నా!!

ఏవం శ్రీకృష్ణ పాదారవిందార్పణమస్తు!!

కృష్ణాయ వాసుదేవాయ హరే పరమాత్మనే

ప్రణత క్లేశ నాశాయ గోవిందాయ నమో నమః!!